క్లుప్తంగా

భోజనశాల నిర్మాణానికి రూ.25 వేల విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో శ్రీసాయి భోజన శాల నిర్మాణానికి ఖమ్మం జిల్లా సాత్రుయి గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ సీర్నం సందీప్‌రెడ్డి, ప్రియాంక రూ.25 వేల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారికి శ్రీ సాయి సేవా సమితి అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, ఆలయ అర్చకుడు కొడవటికంటి రాజశేఖర్‌శర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

ఆలయ శంకుస్థాపనకు నేడు ఎమ్మెల్యే పద్మావతి రాక

నడిగూడెం : మండలంలోని సిరిపురంలో శుక్రవారం జరిగే స్వయంభు శ్రీ రంగనాయక దేవాలయ పునఃనిర్మాణ శంకుస్థాపనకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

గుడిబండలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని గుడిబండలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ నిర్వహణలో భాగంగా 11 కేవీ విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

స్వామివారి శోభాయాత్రను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో ఈనెల 9వ తేదీన నిర్వహించబోయే శ్రీవేణుగోపాల సీతారామ చంద్రస్వామి శోభాయాత్రను విజయవంతం చేయాలని ఈఓ గుజ్జుల కొండారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. స్వామివారి ఊరేగింపు ఏర్పాట్లకు సంబంధించి శుక్రవారం ఆలయలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయమై సలహాలు, సూచనలు ఇచ్చేందుకు పుర ప్రముఖులు, భక్తులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

బడిబయట విద్యార్థి గుర్తింపు



శ్రీరంగాపురంలో బడి బయట ఉన్న విద్యార్థి వివరాలు సేకరిస్తున్న సీఆర్‌పీ రామారావు

నడిగూడెం : మండలంలోని తెల్లబల్లి కాంప్లెక్స్ పరిధిలో గల శ్రీరంగాపురం గ్రామంలో బడి బయట తిరుగుతూ కనిపించిన ఓ విద్యార్థిని సీఆర్‌పీ నందిగామ రామారావు గుర్తించారు. అతను బొడ్డుపల్లి పాపయ్య కుమారుడు యశ్వంత్‌గా గుర్తించారు. ఆ విద్యార్థి గత సంవత్సరంలో రెండవ తరగతి చదివి మానేశాడని, అతనిని పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులను ఒప్పించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండారు గురవయ్య, నాగెల్లి నాగరాజు, కాంపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న సుతారి శ్రీనివాసరావు

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్రస్థాయిలో సావిత్రీబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న ఇందిరాల జ్యోతిని కళాబంధు డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి, సేవా కళాపీఠం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సుతారి శ్రీనివాసరావు గురువారం మండలంలోని లింగగిరి ప్రాథమిక పాఠశాలలో శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పత్తిపాటి శ్రీనివాసరావు, ఊదరి వెంకయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామివారికి చందనాలంకార సేవ



చందనాలంకారంలో స్వామివారు

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా స్వామివారికి గురువారం చందనాలంకార సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి శ్రీవిష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలతో పూజలు చేశారు. తిరుప్పావై సేవాకాలాన్ని మహిళలు వీనుల విందుగా పాడారు. మంగళాశాసనం, నీరాజన మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాదాల గోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు, అధికారులు, ధర్మకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి

- ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



పాలకవీడు : గుండెబోయినగూడెంలో గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



హుజూర్‌నగర్ : 25వ వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి



మునగాల : దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్, ప్రత్యేక అధికారి

పాలకవీడు : అభయహస్తం ఆరు గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణగా గడువు ఈ నెల 6వ తేదీ వరకు ముగుస్తుందని, కావున అర్హులు రేపటిలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండెబోయినగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరేడు సైదులు, ఎంపీపీ భూక్యా గోపాల్, తహసీల్దార్ శ్రీదేవి, ప్రత్యేకాధికారి శంకర్, విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీఓ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

హుజూర్‌నగర్ : ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని 11, 12, 25, 26వ వార్డుల్లో ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించారు. మొత్తం 1,914 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. కౌన్సిలర్లు, వార్డుల అధికారులు, ఇన్‌చార్జ్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతోనే ప్రజలకు న్యాయం

ప్రజాపాలనతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు అజీజ్ పాషా అన్నారు. గురువారం పట్టణంలోని 19వ వార్డులో దరఖాస్తు ఫారాలు అందజేసి మాట్లాడారు.

అర్హులకు అభయహస్తం

అర్హులైన వారికి ప్రభుత్వం అభయహస్తం అందజేస్తుందని మాదవరాయినిగూడెంకు చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు ఆవుల వీరేష్ అన్నారు. గురువారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బండ కవిత కోరారు. గురువారం మండలంలోని కుత్బుషాపురం, గడ్డిపల్లి, మర్రికుంట, చినగారకుంటతండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డీటీ మౌనిక, ఏఈఓ నగేష్, ఏపీఓ సురేష్, ఎంపీఓ మౌలానా, సర్పంచ్‌లు సుందరి నాగేశ్వరరావు, నల్లపాటి వీరమ్మ, భాస్కర్, రామినేని సరస్వతి, మేకల స్రవంతి, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మఠంపల్లి మండలంలో..

మఠంపల్లి : ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పార్వతీకొండానాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి కోరారు. గురువారం మండలంలోని సుల్తాన్‌పూర్ తండా, గుర్రంబోడుతండా, కృష్ణాతండా, రామచంద్రాపురంతండా, చెన్నాయిపాలెంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో అభయహస్తం గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంగ, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కొండానాయక్, సర్పంచ్‌లు విజయ, పార్వతి, నాగు, రామారావు, కృష్ణానాయక్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మోతె మండలంలో..

మోతె : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మోతె ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రావిపహాడ్, విభళాపురం, రాంపురంతండా గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లారావు, తహసీల్దార్ ప్రకాష్‌రావు, డీటీ సూరయ్య, ఏఈఓలు శాంత, మణికంఠ, ఏపీఓ మహేష్, రావిపహాడ్ సర్పంచ్ శామలేటి కోటేష్, ఏఈఓ కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వీబీకేలు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించడమే లక్ష్యం

మేళ్లచెరువు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ పద్మసైదేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని వెల్లటూరు, కప్పలకుంటతండా గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె పాల్గొని ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, సర్పంచ్ గురవయ్య, కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

13వ వార్డులో..

నేరేడుచర్ల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నేరేడుచర్లలోని 13వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు నూకల సుగుణ, సుంకు సులోచన, ఎస్‌కె భాషా, ఆకారపు వెంకటేశ్వర్లు, శ్రీను, మల్లాచారి, సతీష్ తదితరులు ఉన్నారు.

14,108 దరఖాస్తుల స్వీకరణ

మునగాల : మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డి.సతీష్‌బాబు, తహసీల్దార్ పి.ఆంజనేయులు దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా నర్సింహులగూడెం గ్రామపంచాయతీలో ప్రజలు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. కాగా, మునగాలలో 1,929, నర్సింహులగూడెంలో 997 దరఖాస్తులు స్వీకరించినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. గత ఆరు రోజులుగా 14,108 దరఖాస్తులతో పాటు నూతన రేషన్ కార్డుల కోసం నేటి వరకు 2462 దరఖాస్తులు అందాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చింతకాయల ఉపేందర్, కొప్పు ప్రమీల, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, ఎండి.రషీద్, కొమ్ము ఈదా రావు, మండవ శ్రీనివాస్, కాసర్ల బోస్, శ్రీనివాస్, రాము, వినోద్, నరేష్ పాల్గొన్నారు.



గరిడేపల్లి : ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ కవిత



మఠంపల్లి : సుల్తాన్‌పూర్‌తండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ, ప్రత్యేక అధికారి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- ఆర్డీఓ సూర్యనారాయణ



శ్రీరంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడఅర్బన్ : విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అంగన్‌వాడీ టీచర్లను హెచ్చరించారు. గురువారం కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో గల అంగన్‌వాడీ -3 కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల్లో పేర్ల నమోదు, పౌష్టికాహార పంపిణీ రిజిష్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీలకు సూచించారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలకు ఆహార పదార్థాలు ప్రభుత్వ నిబంధనల మేరకు అందించాలని ఆదేశించారు.

డైనింగ్ హాల్ లేకపోవడంపై అసంతృప్తి

కోదాడఅర్బన్ : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను గురువారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సందర్శించారు. గత కొన్ని ఏళ్లుగా పాఠశాలలో డైనింగ్ హాల్ లేక విద్యార్థులు ఆడిటోరియం కింద, గ్రౌండ్‌లో కూర్చుని భోజనాలు చేస్తుండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 700 మంది విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలకు డైనింగ్ హాల్ నిర్మిండంలో పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ విషయమై తనకు సమగ్ర నివేదిక ఇవ్వాలని హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

వయోవృద్ధులకు అండగా యశోద ఫౌండేషన్



యశోద ఫౌండేషన్ చైర్మన్ రుక్మారావును సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్

కోదాడఅర్బన్ : వయోవృద్ధులకు యశోద ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన యశోద ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నరాల రుక్మారావు అన్నారు. గురువారం కోదాడలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభోత్సవంలో యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది వయోవృద్ధులకు సన్మానించి అవార్డులు అందజేశారు. అనంతరం రుక్మారావును సీనియర్ సిటిజన్స్ సన్మానించారు. ఈ సందర్భంగా రుక్మారావు మాట్లాడుతూ వయోవృద్ధులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వాలు వయోవృద్ధుల చట్టాల పట్ల అలసత్వం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య, నాయకులు గడ్డం నర్సయ్య, విద్యాసాగర్, బొల్లు రాంబాబు, సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, యశోద ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి రవి, నరసింహారావు, అనసూర్య, అరవింద్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దితేనే గుర్తింపు



హెచ్‌ఎంలు మధు, సత్యనారాయణరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినప్పుడే ఉపాధ్యాయుడికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు పూట్లూరి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏనిమిదేళ్లుగా ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్‌కు వెళ్లిన బట్టు మధును గురువారం పాఠశాలలో శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా గరిడేపల్లి పాఠశాల నుంచి దిర్శించర్ల జెడ్పీహెచ్‌కు బదిలీపై వచ్చిన హెచ్‌ఎం సత్యనారాయణరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కట్టా మాధవి, ఎస్‌ఎంసీ చైర్మన్ కిరణ్మయి, శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, అశోక్ కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, కోటిరెడ్డి, వెంకటలక్ష్మి, సబియా, వెంకటకృష్ణ, జయమ్మ ఉన్నారు.

ప్రమాదకరంగా గుంతలు



ఆర్లెగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కన ప్రమాదకరంగా గుంత



ఆర్లెగూడెం వంతెన వద్ద రెడ్లకుంట మేజర్ కాలువ కట్టకు ఏర్పడిన గుంత

- పట్టించుకోని అధికారులు
- ఆందోళన చెందుతున్న ప్రజలు

చిలుకూరు : మండలంలోని ఆర్లెగూడెం గ్రామంలో రోడ్డు వెంట గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. నెట్ కేబుల్ వైర్ ఏర్పాటు నిమిత్తం గుంతలు తీసి పూడ్చకుండా వదిలేశారు. నిత్యం ప్రజలు తిరిగే గ్రామ పంచాయతీ పక్కనే గుంత ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇక ఆర్లెగూడెం నుంచి రామ్‌చంద్రానగర్ వెళ్లే రోడ్డు, ఆర్లెగూడెం నుంచి రామాపురం వెళ్లే రోడ్డు వెంట గుంతలు ఉన్నాయి. గుంతలు తీసి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు పూడ్చడం లేదు. కనీసం గ్రామ పంచాయతీ పాలకవర్గం కూడా పూడ్చడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. అలాగే ఆర్‌కే మేజర్ కాలువ పక్కన, ఆర్లెగూడెం వంతెన వద్ద కాలువ కట్టకు బుంగ మాదిరిగా గుంత పడింది. దీంతో ఆ రోడ్డు వెంట పొలాలకు రైతులకు ఇబ్బందిగా మారింది. ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పక్కన గుంతలను, కాలువ కట్టకు పడిన గుంతను పూడ్చాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ ఛత్రునాయక్, ఉపాధ్యాయులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి చత్రునాయక్, మండల నోడల్ అధికారి నట్టె శ్రీనివాస్, కాంప్లెక్స్ నోడల్ అధికారి ముప్పాళ్ల సువర్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రణబోతు రవీందర్ మాట్లాడుతూ ఈ నెల 7న తిరుమలగిరి మండలంలోని బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించే సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, సైదిరెడ్డి, వంగాల వెంకట్‌రెడ్డి, రాంబాబు, కృష్ణయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగమణి, కోటేశ్వరరావు, గుర్వారెడ్డి, శ్రీను, నాగలక్ష్మి, దీప్తి, జ్యోతి, స్వాతి, నజీమా, ఉమ, సునీత, శేఖర్‌రెడ్డి, పద్మావతి, మానస తదితరులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



లూయిస్ బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : దివ్యాంగుల సమస్యలను జిల్లా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాలి శ్రీనివాస్‌నాయుడు అన్నారు. గురువారం కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి శ్రీనివాస్‌నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి బర్మావత్ సీతారాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఎంపీటీసీ వెంకటరమణ



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీటీసీ మేళ్లచెరువు వెంకటరమణ గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఉత్తమ్‌కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం రమేష్, వనపర్తి గుర్వయ్య, కటకం లక్ష్మీనారాయణ, రాంబాబుగౌడ్, మచ్చ హుస్సేన్, నేలపట్ల వెంకటేశ్వర్లుగౌడ్, దాసరి శ్రీను, నందిపాటి రాజేష్, మధు, మైసయ్య, రాజీవ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవికి పూజలు



గోదాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీగోదాదేవికి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, మంజరి ఉత్సవం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగం గావించారు. అనంతరం అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈవో ఎంపి లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందజేత



కాపుగల్లు పీహెచ్‌సీకి కాన్సన్‌ట్రేటర్లు అందజేస్తున్న హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సూర్యాపేట సంస్థ ప్రతినిధులు గురువారం రెండు ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ ఆస్పత్రికి ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందజేయడం సంతోషకరమని అన్నారు. ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు వాడే విధానాన్ని సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో సంస్థ డీజీఎం అంకయ్య, గౌతమ్‌రాజ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

మాలధారణతో మానసిక ప్రశాంతత



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ రాంబాబుగౌడ్

కోదాడరూరల్ : మాలధారణతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కోదాడ పట్టణ ట్రాఫిక్ ఎస్‌ఐ ఎస్.రాంబాబుగౌడ్ అన్నారు. గురువారం కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు దాత కౌన్సిలర్ లంకెల రమాదేవినిరంజన్‌రెడ్డి కుమారుడు ఓహిన్‌రెడ్డి, బత్తిన వీరనగేష్ -త్రివేణి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్‌ఐ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అన్నదానం చేయడం పుణ్యకార్యమని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, నాగరాజు, రంగారావు, మాలధారులు ఉన్నారు.

అయోధ్య అక్షింతల పంపిణీ



బక్కయ్యగూడెంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు

నేరేడుచర్ల : మండలంలోని బక్కయ్యగూడెంలో అయోధ్య రామాలయ అక్షింతలను శ్రీరామాంజనేయ భక్తబృందం సభ్యులు గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు శానం వెంకటేశ్వర్లు, వీరయ్య, లక్ష్మయ్య, లింగయ్య, శోభ, అనిత, శృతి, రమ్య, నాగమ్మ, ఉర్మిల, నర్సమ్మ తదితరులు ఉన్నారు.

ఆక్రమిస్తున్నారు.. సాగు చేస్తున్నారు



ఇరుపక్కల ఆక్రమణకు గురైన బేతవోలు రోడ్డు

- బేతవోలు రోడ్డు ఇరుపక్కల ఆక్రమణ
- ఇరుకుగా మారిన రహదారి
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

చిలుకూరు : మండల కేంద్రం పరిధిలోని కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై బేతవోలు క్రాస్ రోడ్డు నుంచి బేతవోలు వరకు గల రోడ్డు ఇరుపక్కల ఆక్రమణకు గురైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు అసలే రద్దీగా ఉంటుంది. ప్రస్తుతం ఆక్రమణకు గురి కావడంతో రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే ఎటు తప్పుకోలేని పరిస్థితి నెలకొంది. రోడ్డు ఇరు పక్కల గల రైతులు కొద్దికొద్దిగా రోడ్డు భూమికి ఆక్రమించడంతో చివరకు రోడ్డుపై ఒక వాహనం మాత్రమే వెళ్లే దారిగా మిగిలింది. ఎదురుగా వాహనం వస్తే పొలాల్లోకి దిగాల్సి వస్తోంది. ఇక ఈ రోడ్డుపై రాత్రి సమయంలో వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. మండల పరిధిలోని జెర్రిపోతులగూడెం, చెన్నారిగూడెం, ఆచార్యులగూడెం, పోలేనిగూడెం, కొండాపురం, మాధవగూడెం తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డుపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి బేతవోలు రోడ్డు ఆక్రమణలను తొలగించి రోడ్డును విస్తరించాలని చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

విగ్రహమూర్తులకు పంచామృతాధివాసం



జలబిందెలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్తున్న మహిళలు

మోతె : మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీశ్రీ శ్రీరామచంద్రాస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా గురువారం విగ్రహమూర్తులకు పంచామృతాధివాసం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జలబిందెలతో ఊరేగింపుగా దేవాలయాలని వెళ్లి పంచామృతం కలిపిన జలంతో విగ్రహమూర్తులకు అభిషేకం చేశారు. హోమం, విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాపంశెట్టి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.